
# బీసీలమంతా.. కాసాని వెంటే..

## పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుంటాం

## బీసీలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాల్సిందేనంటున్న బీసీ నేతలు

**రంగారెడ్డి, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : బీసీల అభ్యున్నతికి జీవితాన్ని ధార బోసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని బీసీ నేతలు కొనియాడుతున్నారు. 96 కులాలను ఐక్య వేదిక పేరుతో ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కాసాని ఘనతను వివరిస్తున్నారు. పార్ల మెంటులో బడుగు బలహీన వర్గాల గొంతుక వినబడాలంటే కాసానిని గెలిపించుకుని తీరాలని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. రాజ్యాధికారానికి దూరం కావడం వల్లనే బీసీలు రాణించలేకపోతున్నారని, చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుందామని నేతలు పేర్కొంటున్నారు. బీసీలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలతోపాటు నిస్వార్థంతో కూడిన ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి బీసీల శక్తిని, ఐక్యతను చాటుదామని పిలుపునిస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా.. కాసాని వెన్నంటే ఉండి ఆయన గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా కాసాని విజయానికి పాటుపడదామని నేతలు కోరుతున్నారు.**



### బీసీల సత్తా చాటుతాం : కాశీనాథ్ యాదవ్



బీసీలు కేవలం రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకులు కాదు. మాకంటూ ఎంతో ఆత్మాభిమానం ఉన్నది. పార్ల మెంటు ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుని మా సత్తా చాటుతాం. బీసీల్లో ఐక్యతపై కాంగ్రెస్ నేతలు అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా ఈ ఎన్నికల్లో సమైక్యంగా నిలబడి బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుని బీసీలంటే అల్లాటప్పాకాదని నిరూపిస్తాం. బీసీ ఓటర్లు సైతం రాజకీయ పక్షాల మోసపూరిత మాటలను గుర్తించాలి. బీసీలకు ప్రాధాన్యతనిచ్చిన పార్టీకి అండగా నిలవాలి.

### రాజకీయాలకతీతంగా ఒక్కటవుతాం : అబ్దుల్ సత్తార్



పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థిగా బీసీ బిడ్డ కాసానికి టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ ఈ వర్గంపై తన చిత్తశుద్ధిని చాటుకున్నది. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెనుకబడిన వర్గానికి చెందిన మా నేతను చేవెళ్లలో భారీ మెజార్టీతో గెలిపించుకుని బీసీల్లో ఐక్యతను నిరూపించుకుంటాం. ఇతర పార్టీలు బీసీ వర్గాలకు సీటు ఇవ్వకపోవటంతో పాటు పైగా అవహేళనగా మాట్లాడటం సరికాదు. బీసీలు సైతం ఈ ఎన్నికల్లో విజ్ఞతతో వ్యవహరించాలి. చేవెళ్లలో కాసానిని గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు తగిన గుణపాఠం నేర్పాలి.

### ఏకమై అహంకారులకు బుద్ధి చెబుతాం : నాగేశ్, ఆరెకటిక సంఘం



ఇంకా ఎంతకాలం బీసీలందరం ఒక్కటి కాకుండా ఉందాం. ఇప్పటికైనా ఏకమై అహంకారంతో బీసీలను చులకన చేసి మాట్లాడుతున్న నేతలకు బుద్ధి చెబుతాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని బీసీల సత్తా ఏంటో చూపిద్దాం. ప్రతి ఇంటికి తిరిగి బీసీలను కూడగడుదాం. కొంతమంది అహంకారపరుల నోటికి తాళం వేయాలంటే మన ఓట్లు కాసాని జ్ఞానేశ్వర్‌కు వేసి గెలిపించాలి.

### కాసాని గెలుపు కోసం ప్రచారం చేస్తాం : కర్ణ కోట బాలింగోజీ బీసీ సంఘం నాయకుడు



కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవడానికి ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం. బీసీ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్నది. మనం తలుచుకుంటే బీసీ అభ్యర్థి గెలువడమనేది పెద్ద సమస్య కాదు. ప్రతి బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేసి గెలిపించుకుందాం. కారు కూతలు కూస్తున్న వారికి కంట్లో కారం కొట్టినట్లు కావాలి. బీసీలను ఇంత చులకన చేస్తున్న వారికి గుణపాఠం చెప్పుదాం.

### భారీ మెజార్టీ అందిస్తాం : రాములు



తెలంగాణలో బీసీ సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు. చెవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నాయకుడికి టికెట్ కేటాయించడం హర్షణీయం. బీసీ ఓటర్లు అందరూ ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది.

### బీసీలు రాజకీయంగా ఎదగాలి : జంగయ్య



బీసీలు రాజకీయంగా ఎదుగాల్సిన అవసరం ఉన్నది. బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు బీసీలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనేక మంది బీసీలకు పార్టీ తరపున టికెట్ ఇచ్చారు. బీసీలందరూ బీసీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలింపించుకోవాలి.

### కాసాని గెలుపు ఖాయం : కావలి మల్లేశ్ ముదిరాజ్, హైతాబాద్, షాబాద్ మండలం



పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపొందడం ఖాయం. 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలమంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని పార్లమెంట్‌కు పంపిద్దాం. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చూపుదాం.

### బీసీ నేతను గెలిపించుకుందాం : పరిగి గణేశ్ గౌడ్, మల్లారెడ్డిగూడ, షాబాద్ మండలం



బీసీనేతను ఎంపీగా గెలిపించుకుంటే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఎంతో సేవ చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఈ ప్రాంతంపై మంచి పట్టున్నది. ఎన్నో రోజుల తర్వాత ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చింది. ఇతర పార్టీల్లో బీసీలను పట్టించుకునేవారే కరువయ్యారు. పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి మన ఓటు మన నాయకుడికే వేసుకుని భారీ మెజార్టీతో బీసీ నేత జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.

### కాసాని గెలుపు అహంకారులకు చెంపపెట్టు కావాలి : రేగొండి శ్రావణ్ కుమార్, మంబాపూర్ గ్రామం



బీసీలపై కాంగ్రెస్ నేతలు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. తిరిగి బీసీలనే అవమానపర్చేలా మాట్లాడడం సిగ్గుచేటు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు అహంకార నాయకులకు చెంపపెట్టు కావాలి. కాసాని విజయం కోసం బీసీలు సైనికుల్లా ముందుకు కదలాలి.

### బీసీలంతా ఏకమై సత్తా చాటాలి : మల్లేశం, ఖానాపూర్ గ్రామం



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను సీఎం కేసీఆర్ గుర్తించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాల బీసీలందరం మూకుమ్మడిగా కాసాని జ్ఞానేశ్వర్‌ను బలపరుస్తూ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల సత్తా చాటాలి.

### బీసీలంతా ఏకతాటిపైకి రావాలి : జి.రాజేందర్ గౌడ్, వికారాబాద్



చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా టీఆర్ఎస్ తరపున బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు మంచి అవకాశం కల్పించడం సంతోషకరం. బీసీలకు దమ్ముంటే కాసానిని ఎంపీగా గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాలుకు మనమందరం ఏకమై ఓటు ద్వారా సమాధానం చెప్పాలి. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా చేసిన అనుభవం జ్ఞానేశ్వర్‌కు ఉన్నది. అత్యధికంగా ఉన్న బీసీలంతా పార్టీలకతీతంగా ఆయనకు ఓటేయాలి.

### బీసీల గళం వినిపించాలి : గిరీశ్ కొఠారీ, వికారాబాద్



బీసీలందరం ఏకతాటిపైకి వచ్చి రానున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటినట్లు అవుతుంది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గానికి పెద్దపీట వేసి బీసీలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బీసీల సత్తాను చాటేందుకు ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

### మా నాయకుడిని మేము గెలిపించుకుంటాం : మల్లేశ్ ముదిరాజ్, మోత్కూరు, దోమ మండలం



96 కులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీ గెలిపించి మా బీసీల సత్తా చాటుతాం. ఓట్ల సమయంతో బీసీలను పావులుగా వాడుకొని అధికారం దక్కించుకుంటున్న రెడ్డి వర్గానికి చెందిన నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో చుక్కలు చూపిస్తాం. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం. మాట్లాడే ముందు కులమతాలకు అతీతంగా మాట్లాడాలనే విషయాన్ని ఆయా పార్టీల నాయకులు గుర్తుంచుకొని మాట్లాడాలి.

### బీసీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జోగు నర్సింహులు, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు

బీఆర్ఎస్ అధినేత బీసీ నాయకుడికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరూ ఏకమై సద్వినియోగం చేసుకోవాలి. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలి. బీసీల మధ్య చిచ్చుపెట్టి ఏకం కాకుండా చేస్తున్నారనే విషయాన్ని బీసీలు గమనించి ఐక్యతతో ముందుకెళ్లాలి. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని సత్తా చాటుదాం. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటువేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. అగ్రకులాల నేతలు మనందరినీ ఓటు రాజకీయాలకు బలిపశువుల్లా వాడుకుంటున్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన మైనార్టీ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 21 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండీ దావుద్, రంగారెడ్డి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎంఏ షమీర్, తదితరులు ఎమ్మెల్యేను కలిసి.. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్‌కు సంఘీభావం ప్రకటించారు. కాసాని గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం మైనార్టీలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. తనను గెలిపించిన మాదిరిగా అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో గెలువడానికి కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని కోరారు. నాయకులను, మాజీ సర్పంచ్‌లను, కౌన్సిలర్లను కాంగ్రెస్ అభ్యర్థి లొంగదీసుకోవాలని చూస్తున్నారని.. వారి ఆటలను సాగనివ్వమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ సర్వర్, మండల మైనార్టీ నాయకులు నిహాల్ అహమ్మద్, ఇమ్రాన్, నవాస్, అఫ్రోస్, మతిన్, ఖాదర్, తబ్రేస్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే



సైదాబాద్ రోజ్‌ల్యాండ్ కాలనీలో స్థానికులతో కలిసి విక్టరీ సింబల్ చూపిస్తున్న ఎమ్మెల్యే బలాల, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 21 : నియోజకవర్గంలో స్థానికంగా జరిగిన అభివృద్ధి చూసి ప్రజలంతా ఓట్లు వేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం సైదాబాద్ డివిజన్‌లోని జాకీర్‌హుస్సేన్ కాలనీ, జీవన్‌యార్ జంగ్ కాలనీ, అమీన్‌కాలనీ, మదీనా కాలనీ, ఫర్హాకాలనీ, రోజ్‌ల్యాండ్ కాలనీ, ముంతాజ్ కాలనీలోపాటు పలు ప్రాంతాల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక..

బడంగ్‌పేట, ఏప్రిల్ 21 : రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడుగా పనిచేసిన కర్రె కృష్ణ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన గారి లక్ష్మారెడ్డి సమక్షంలో బడంగ్‌పేటకు చెందిన బీఆర్ఎస్ నేతలు కొంత మంది కాంగ్రెస్ గూటికి చేరారు. కార్యక్రమంలో జిల్లెల నరేందర్ రెడ్డి, బాలప్ప, పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన బ్రాహ్మణ సంఘాల నాయకులు



తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి బ్రాహ్మణ సంఘాల నాయకులు తులసీ శ్రీనివాస్, నాయకులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్నిధానం శ్రీధర్ శర్మ బృందంతో సీఎంకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వారణాసి వంశీ, వక్కలంక శ్రీనివాస్‌రావు, నందిరాజు లక్ష్మీనారాయణ, మంగు రాఘవరావు, మంగపతిరావు, మంత శాస్త్రీ వడ్లమాని మమత, స్త్రీ శక్తి అనురాధ, బాల శ్రీనివాస్, ఎస్‌టీ చారి, మధుమోహన్, తదితరులు పాల్గొన్నారు.

– ఎల్బీనగర్

# ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతా..

ఆర్కేపురం, ఏప్రిల్ 21 : చేవెళ్ల కార్మిక, కర్షకుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా పేద ప్రజల సంక్షేమ, అభివృద్ధికి పాటుపడుతానని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తా, టెలిఫోన్ కాలనీ చౌరసాలో కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్ పాల్గొన్నారు.

● పహాడిషరీఫ్, ఏప్రిల్ 21: పదేళ్ల భారతదేశ పాలనలో ప్రజాధనాన్ని దోచుకుని, దాచుకుని బడాబాబులకు పంచింది మోడీ ప్రభుత్వమేనని చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడిషరీఫ్‌లోని ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రధాని మోడీ మోసపూరిత వాగ్దానాలు,యువతకు ఉద్యోగాలు, సామాన్య ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు, దళితులకు రిజర్వేషన్‌లు అనేక హామీలు ఇచ్చి విస్మరించారని అన్నారు.

# అనాథల విద్యార్థులను ఆదుకోవాలి




అనాథ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న రవి కుమార్, లింగారెడ్డి

ఆర్కేపురం, ఏప్రిల్ 21 : దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని కెనరా బ్యాంక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డి అన్నారు. సరూర్‌నగర్‌లోని ఆదరణ అనాథ ఆశ్రమంలోని 10వ తరగతి విద్యార్థులకు కెనరా బ్యాంక్ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.69,500లను అందజేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజం లోని అనాథ విద్యార్థులకు సహాయసహకారాలు అందించాలని కోరారు. కె.సురేందర్, విశ్వనాథ్, ప్రసాద్, అనిల్‌కుమార్, మనోజ్, భరత్ కుమార్, రాజునాయక్, ఆదరణ నిర్వాహకుడు జాడి మాధవరావు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU**
**I.A.No. 102/2020**
**IN**
**O.S.No. 41/2020**

Between:
Nissankararao Sailaja ...Petitioner/Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Respondents/Defendants

To
D.2 Rayapareddy Lakshmi, W/o. Vijaya Krishna, Hindu, Aged about 63 Yrs, R/o. Door No. 1-7-263, Hanuman Nagar, Chaitanyapuri, Hyderabad-56, Telangana State.
D.3 Sugnana Lakshmi Saraswathi, W/o. Satyanarayana Murthy, Hindu, Aged about 62 Yrs, R/o. D.No. 13-1-210/307 Mothi Nagar, Behind Danbasco School, DSP Colony, Balanagar, R.R. District-500018. Telangana State.

పై I.A.No. 102/2020 in O.S.No. 41/2020లో రెస్పాండెంట్ నెం.2 మరియు 3 అయిన మీ ఇరువురికి నోటీసు నిమిత్తం ది.19-06-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 19-06-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గాని పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 19-06-2024న
ఉయ్యూరు
ది. 15-04-2024
**ఇట్లు : టి. చంటిబాబు,** అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT VUYYURU**
**O.S.No. 41/2020**

Between:
Nissankararao Sailaja ...Plaintiff
AND
1.Koduru Seshu and 3 Others ...Defendants

To
R.2 Rayapareddy Lakshmi, W/o. Vijaya Krishna, Hindu, Aged about 63 Yrs, R/o. Door No. 1-7-263, Hanuman Nagar, Chaitanyapuri, Hyderabad-56, Telangana State.
R.3 Sugnana Lakshmi Saraswathi, W/o. Satyanarayana Murthy, Hindu, Aged about 62 Yrs, R/o. D.No. 13-1-210/307 Mothi Nagar, Behind Danbasco School, DSP Colony, Balanagar, R.R. District-500018. Telangana State.

పై O.S.No. 41/2020లో డిఫెండెంట్ నెం.2 మరియు 3 అయిన మీ ఇరువురికి నోటీసు నిమిత్తం ది.19-06-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 19-06-2024న ఉదయం గం.10-30లకు స్వయముగా గాని, లేక వారి వకీలు ద్వారా గాని పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 19-06-2024న
ఉయ్యూరు
ది. 15-04-2024
**ఇట్లు : టి. చంటిబాబు,** అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130

**COURT NOTICE**
**IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURTS: AT SECUNDERABAD**
O.S.No: 34 OF 2020

Between:
Bank of Baroda, Tarnaka Branch, Secunderabad ...Plaintiff
And
1. J. Balachenna Reddy S/o. Keshava Reddy
2. Smt. G.V. Uma Devi W/o. J. Balachenna Reddy Both R/o. H.No. 3-15-20/103, Gangadhar Sahara States Mansoorabad, L.B.Nagar Ranga Reddy District-500068. ... Defendants

Please take notice that the above named plaintiff filed suit for recovery of outstanding dues of loan amounts availed by you with accrued interest and costs thereon against you.
The Hon'ble Court posted above case on 30.04.2024 at 10.30 AM for your appearance either in person or through cousel, failing which the case will be heard and decided on merits in your absence.
By Order of Court
**Sd/- (T. Umadhar Rao)** Advocate
H.No. 2-1-210, Plot No. 25, Road, No.2, Venkataramana Colony Mamathanagar, Nagole, Hyd.
Cell: 9246342374 (M)
umadhar777@gmail.com

PUBLIC NOTICE
**TO WHOMSOEVER IT MAY CONCERN**
Public is hereby informed that my client Mr. LVR Murthy resident of Flat NO. 203 Srinivasa Residency Shirde Enclave badangpet, Hyderabad 500058 states as follows: He is the owner of said Flat which is self acquired and not a hereditary property. He is having three children. If anybody is having any clarification of anything connected to the property should contact the undersigned within ten days from the date of publication with necessary documentary evidence, failing which nobody will not be allowed to contact me after stipulated date. Further It is informed to the Public that anybody contact with harassment and quarrel with him or any one of his children in connection with property deemed to be treated illegal and restrain from such illegal activities. His children are not responsible to answer questions to anybody.
**Sd/- P.R.BHARAT KUMAR** Advocate
H.No. 3-147, Old Sai Chandra Colony, Dammaiguda, Medchal Malkajgiri Dist. Ph: 6305979641

# బీజేపీ, కాంగ్రెస్‌లో చేరికలన్నీ బోగస్..

## బీఆర్ఎస్ పార్టీ జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫోద్దీన్



పహాడిషరీఫ్, ఏప్రిల్ 21 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు తమ కార్యకర్తలకే కండువాలు కప్పి బీఆర్ఎస్ నుంచి భారీగా చేరుతున్నారని ప్రచారం చేస్తున్నారని, అలా చెప్పే చేరికలన్నీ బోగస్ అని బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫోద్దీన్ అన్నారు. జల్‌పల్లిలోని తన నివాసంలో ఈద్‌మిలాప్ విందు ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో అనే అభద్రతా భావం నెలకొన్నదని, ఈ క్రమంలో వేలాది మంది తమ పార్టీల్లో చేరుతున్నారని ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ,కాంగ్రెస్ అభ్యర్థుల గ్రాఫ్ దినదినానికి పడిపోతుందని, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల ఎంపీగా విజయం సాధిస్తారని అన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్తల జోలికిరావద్దు..

కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి రావద్దని షర్ఫోద్దీన్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిందేమిలేదని, ప్రజలకు కనీస వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, భవిష్యత్‌లో బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని జోస్యం చెప్పారు.

# పిల్లలపై శ్రద్ధ పెట్టాలి..

సైదబాద్, ఏప్రిల్ 21 : తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ హేమ ఠాగూర్ అన్నారు. చంపాపేట శ్రీత్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ సీనియర్ కేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ( స్నాతకోత్సవం) కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యార్థులు తమ ఆట, పాటలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ హేమ ఠాకూర్, కళ్యాణ్‌వర్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాధురి, శ్వేత, ప్రిన్సిపాల్ శారద , తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు..



హనుమాన్ జయంతోత్సవాలను పురస్కరించుకుని సైదాబాద్‌లోని జైలు గార్డెన్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి గణపతి పూజ, తదితర పూజా కార్యక్రమాలను కొనసాగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు జయప్రకాశ్, జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఉమాశంకర్, నాగభూషణం, పృథ్వీరాజ్, మాదన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

– సైదాబాద్